**MUNICIPALITY OF MAHABUBABAD CONDUCTED VARIOUS PROGRAMS.**

**COLLABORATED WITH THE GDC MAHABUBABAD**




**Receiving the collaboration certificate from commissioner of Municipality Mahabubabad**

**Municipality Mahabubabad Collaborates with Government Degree College Mahabubabad to Conducted**

**Essay Writing Competition on**

# SWATCH SARVEKSHAN-2022

**Date: 29th Nov 2021**

**Time: 11A.M**

**Venue: Government Degree College Mahabubabad**




**During this programme, the principal of the college gave a PowerPoint for the documentation of the Swachh technology challenge, in which she contributed ideas for new technology for protection of environment clean and green.**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము
పురపాలక సంఘం - మహబూబాబాద్
హెచ్చరిక/నిషేధం
SWACHH SURVEKSHAN 2022
పట్టణ ప్రగతి
పట్టణములోని ప్లాస్టిక్ సంచులను (క్యారీ బ్యాగులు) విక్రయించే వ్యాపారస్తులు, వినియోగించే వినియోగదారులకు భారత ప్రభుత్వ పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ వారి ఉత్తర్వులు జి.యస్. ఆర్. నెం. 571 (బి), తేది 12-08-2021 ప్రకారము 75 మైక్రాన్స్ కన్నా తక్కువ మందంగల ప్లాస్టిక్ కవర్లు, బ్యాగులు మరియు ఒక్కసారి వాడి పారవేసే ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు (Disposal) అమ్మిన, వాడిన నిల్వ చేసిన, దిగుమతి చేసుకున్న పంపిణీ చేసిన యెడల రూ. 1,000/- నుండి 25,000/-భారీ జరిమానాతోపాటు చట్ట ప్రకారము చర్యలు తీసుకొనబడును.
దుకాణ యజమానులు చెత్తను తడి, పొడి మరియు ప్రమాదకర వ్యర్థాలుగా విభజించడానికి తమ స్వంత (3) డబ్బాలను దుకాణము వద్ద ఏర్పాటు చేసుకోవాలి మరియు షాపు దగ్గరికి వచ్చే మున్సిపల్ వాహనాలకు అందివ్వాలి. ఇట్టి రమాలను ఉల్లఘించిన వారికి SWM నియమాలు
Say NoTo Plastic
SAY NO TO PLASTIC
మీరు ప్రత్యేకతను చూపించవచ్చు
మీ వ్యర్థాలను వేరు చేయడం!
The Ministry of Environment and Forests, Government of India has issued orders vide G.S.R No. 571 (b), dated: 12/08/2021 to the traders who sell plastic bags (carry bags) in the town. The sale / maintaining stock of plastic covers and bags less than 75 microns in thickness and disposable plastic glasses and plates will attract heavy fine from Rs.1,000/- to Rs.25,000/- or legal action will be initiated or Both.
All the Shop owners are required to set up their own (3) bins at their store and segregate the garbage into wet, dry and hazardous waste and the same given it to municipal vehicles coming to the shop step. Strict penalty of Rs.1,000/- to Rs.10,000/- will be imposed against the violators as per SWM rules-2016.
- కమీషనర్, పురపాలక సంఘం, మహబూబాబాద్


తెలంగాణ ప్రభుత్వం-పట్టణ ప్రగతి
పురపాలక సంఘం - మహబూబాబాద్
SWACHH SURVEKSHAN 2022
స్వచ్ఛ సర్వేక్షన్ 2022
మేము స్వచ్ఛతపై సైనికులము
నేను నా ఇంటి వద్దనే కంపోస్ట్ ఎరువును తయారు చేసుకొంటాను
నాలెడ్జ్ పార్టనర్ : అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా
కమీషనర్ - పురపాలక సంఘం


తెలంగాణ ప్రభుత్వం-పట్టణ ప్రగతి
పురపాలక సంఘం - మహబూబాబాద్
SWACHH SURVEKSHAN 2022
స్వచ్ఛ సర్వేక్షన్ 2022
మేము స్వచ్ఛతపై సైనికులము
నేను కూరగాయలు కొనడానికి వెళ్లినపుడు జనపనార లేదా పేపర్ సంచిని తీసుకొని వెళతాను
SAY NO TO PLASTIC
SAY NO! TO PLASTIC BAGS
నాలెడ్జ్ పార్టనర్ : అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా
కమీషనర్ - పురపాలక సంఘం






**Essay Writing Competition conducting at GDC Mahabubabad**

## List of Easy Writing School Level Winners

1. Harshill 9th Thakahashila High School
2. D. Rakshitha 10th Class. TSWRS
3. Sai sumdaya 8th Class Exeshile High school ART

## List of Easy Writing Junior College Level Winners

1. K Radhiks1st Year GJ C
2. Ch. Jhansi Ist year KGBV
3. D. Shruthi Ist year KGBV

## List of Easy Writing Degree College Level Winners

1. Sravani B. Sc II (BZC) year
2. Ranjith Kumar II (BZC).
3. Md Asma B. Com II nd Year.




**Receiving appreciation certificate with medal for Best College of Swatch Sarvekshan" by the Municipal Commissioner Mahabubabad to the Principal**




**Receiving Certificates and medals from Municipal Commissioner Mahabubabad**

### పురపాలక సంఘం, మహబూబాబాద్ :: మహబూబాబాద్ జిల్లా

ఆర్.సి. నెం. ఇ/స్వచ్ఛ సర్వేక్షన్/2022. తేది. 26 11 2021.

### స ర్క్యు ల ర్

విషయము :- మహబూబాబాద మున్సిపాలిటి – స్వచ్ఛ సర్వేక్షన్ 2022 లో భాగముగా పౌర నిశ్చితార్థ కార్యకలాపములు నిర్వహించుట – తడి, పొడి చెత్త వేరుచేయుటపై మరియు ఇంటి వద్దనే తడి చెత్తతో ఎరువు తయారీపై మరియు ప్లాస్టిక్ వాడకము అనర్థాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించుట – తేది. 29-11-2022 న ఉ.11-00 గం. లకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహబూబాబాద్ నందు నిర్వహించు వ్యాసరచన పోటీలో విద్యా సంస్థలు పాల్గొనుట గురించి.

సందర్భము:- శ్రీయుత కమీషనర్ & డైరెక్టర్, మున్సిపల్ పరిపాలన శాఖ, హైదరాబాద గారి సర్క్యులర్ నెం. ఇ-63700/2020/2, తేది. 25-11-2021 ననుసరించి.

-:::-

పై విషయ సందర్భము ననుసరించి, స్వచ్ఛ సర్వేక్షన్ 2022 లో భాగముగా పౌర నిశ్చితార్థ కార్యకలాపములు నిర్వహించుట, తడి - పొడి చెత్తను వేరుచేయుట మరియు ప్లాస్టిక్ వాడకము వలన ఏర్పడు అనర్థాలపై మరియు ఇంటి వద్దనే తడి చెత్తతో ఎరువు తయారు చేయుట మొదలగు అంశములపై "వ్యాసరచన పోటీలు" నిర్వహించి, అట్టి పోటీల ప్రతిపాదనలు పంపవలసినదిగా పై సందర్భము ద్వారా తెలియచేసినారు. ఇట్టి పోటీలలో పాల్గొన్న వారికి ఉత్తమ అవార్డులు అంద చేయవలసినదిగా ఆదేశించినారు.

కావున ఈ దిగువ చూపిన అంశములపై తేది. 29-11-2022 న ఉ.11-00 గం. లకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహబూబాబాద్ (ఎన్.టి.ఆర్. స్టేడియం వద్ద) నందు "వ్యాస రచన పోటీలు" నిర్వహించబడును. ఒక్కొక్క అంశముపై 200 పదాలకు మించకుండా యుండి క్లుప్తముగా వివరించవలసినదిగా కోరనైనది.

1. గృహాలలో తడి-పొడి చెత్తను వేరు చేసి ఇచ్చుట.
2. హోం కంపోస్టింగ్ చేయుట.
3. ప్లాస్టిక్ వాడకమును పూర్తిగా నిషేదించుట.

కావున మహబూబాబాద్ మున్సిపల్ పరిధి లోని సమస్త విద్యా సంస్థలు తమ తమ విద్యార్థులను ఇట్టి వ్యాస రచన పోటీలో కనీసం (5) విద్యార్థులకు మించకుండా పాల్గొనునట్లు చూడవలసినదిగా కోరనైనది.

KPD 26/11/2021.
కమీషనర్,
మహబూబాబాద్ మున్సిపాలిటి.

సమస్త విద్యా సంస్థలు,
మహబూబాబాద్ మున్సిపాలిటి గారలకు.
దీని ప్రతి శ్రీయుత చైర్మన్, మహబూబాబాద్ మున్సిపాలిటి గారికి సమాచారార్థమై సమర్పించనైనది.

**Program to raise awareness about the dangers of plastic, developed in collaboration with the Municipality of Mahabubabad**

**Rally on minimizing the plastics**










NATIONAL SERVICE SCHEME
7386
400 400

## ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

:ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి

**మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబర్ 26 (ప్రభ న్యూస్)** : ప్రభుత్వం, ప్రజల భాగస్వామ్యంతో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి మన పట్టణంలో ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1, 2, మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ పిలుపులో భాగంగా ప్లాస్టిక్ నిషేధం పై కళాశాల నుండి రైల్వేస్టేషన్ వరకు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈర్యాని ఉద్దేశించి ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచుల తయారీలో ప్రమాదకరమైన రసాయనాలు, రంగులతో ఆరోగ్యానికి హానికరం చేసే కాడ్మియం సీసమ్ లను ఉపయోగించి తయారుచేసిన కవర్లు భూమిలో కలిసిపోవని, వీటిని వాడటం వల్ల భూసారం దెబ్బతింటుందని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల క్యాన్సర్ వస్తుందని, ప్లాస్టిక్ పై నిషేధాన్ని ఒక ఉద్యమంలా కొనసాగించాలన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్ మోహన్ రెడ్డి, కమిషనర్ ప్రసన్న రాణి ప్రసంగించారు. ఈ ర్యాలీ లో కౌన్సిలర్ చిట్యాల జనార్ధన్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు రామా రత్నమాల, వెంకటేశ్వర్లు, లైబ్రేరియన్ మల్లేశం, పీడీ శశి కాంత్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న డిగ్రీ కళాశాల విద్యార్థులు


Wed, 27 October 2021
https://epaper.prabhanews.com/c/63980669


## ప్లాస్టిక్ మహమ్మారిని తరిమికొడదాం


ప్రదర్శనలో పాల్గొన్న చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, కమిషనర్ ప్రసన్నరాణి

**మహబూబాబాద్, న్యూస్‌టుడే:** పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ మహమ్మారిని తరిమికొడదామని పురపాలక సంఘం చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ నిషేధంపై మంగళవారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సహకారంతో జిల్లా కేంద్రంలో మానవహారం నిర్వహించి అనంతరం ప్రధాన వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. వివేకానంద చౌరస్తాలో మానవహారం నిర్వహించి అనంతరం మదర్‌థెరిసా చౌరస్తా వద్ద ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పుర కమిషనర్ కె. ప్రసన్నరాణి, తెరాస ఫ్లోర్‌లీడర్ చిట్యాల జనార్దన్, కౌన్సిలర్లు డి. వెంకన్న, పి. రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు గురులింగం, శ్రీహరి, పర్యావరణ ఇంజినీర్ క్రాంతి, ఎన్ఎస్ఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ను నిషేధించండి.. వాతావరణాన్ని కాపాడండి

మహబూబాబాద్ టౌన్ అక్టోబరు 26 : ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించి పర్యావరతణాన్ని కాపాడాలని స్థానిక మునిసిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి అన్నారు. మహబూబాబాద్ పట్టణంలో మంగళవారం ప్లాస్టిక్ నిషేదంపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. స్థానిక వివేకానంద సెంటర్ నుంచి మదర్‌థెరిస్సా సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ప్లాస్టిక్‌ను వాడకుండా నిషేధించాలని విజ్ఞప్తి చేశారు. అందుకు వ్యాపారులు కూడ సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రసన్నారాణి, టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, కౌన్సిలర్లు పోతురాజు రాజు, దండెబోయిన బుజ్జి వెంకన్న, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు గురులింగం, దండె శ్రీహరి, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ క్రాంతి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

**Harithaharam Program that was carried out in collaboration with the Municipality of Mahabubabad.**






**Estab-lishment of a rain water harvesting pit at the backside of the college in collaboration with the municipality mahabubabad.**




